ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది. 18.03.2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో వేసవిలో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు.
2. హైదరాబాద్ నగరాన్ని ప్రణాళికాబద్ధమైన నగరంగా తీర్చిదిద్దనున్నట్లు మంత్రి D శ్రీధర్ బాబు చెప్పారు
3. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల వారికి విద్యా , ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచే ప్రతిపాదనతో రెండు వేర్వేరు బిల్లులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ రోజు శాసన మండలిలో ప్రవేశపెట్టారు.
4. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునర్వికాస పనులు వేగంగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి తెలిపారు.

-------------------------

**TG-Assembly-Drinking Water:**

రాష్ట్రంలో ఈ వేసవిలో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు. శాసన సభలో ఈ రోజు పలువురు సభ్యులు జీరో అవర్ లో లేవనెత్తిన అంశాల పై స్పందిస్తూ మంత్రి ఈ విషయం చెప్పారు. జిల్లా కలెక్టర్లకు ఈ విషయమై

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలిచ్చారని , అలాగే నిధులను కూడా విడుదల చేసినట్లు గుర్తుచేశారు. ఎక్కడైనా త్రాగునీటి సమస్యలు ఉన్నట్లు సభ్యులు ప్రభుత్వం దృష్టికి తెస్తే వెంటేనే తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు.

**(Soundbyte-Ponguleti)**

పలువురు సభ్యులు తమ నియోజక వర్గాల్లో తాగు , సాగు నీటి సమస్యలను జీరో అవర్ లో ప్రస్తావించారు.

**(MSL)**

---------------------------

**యాడ్ తాగునీటి సరఫరా-సీతక్క**

ఇదే అంశంపై శాసన మండలి ప్రశ్నోత్తరాల్లో పలువురు సభ్యుల ప్రశ్నకు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరాలో ఎలాంటి సంక్షోభం లేదని స్పష్టం చేశారు. వేసవిలో కూడా నిరంతరం తాగునీటిని అందించేందుకు నీటి పారుదల శాఖతో కలిసి రిజర్వాయర్లలో కనీస నీటి మట్టం నిల్వ ఉండేలా తగిన ఏర్పాట్లు చేశామని ఒకవేళ నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడితే ప్రత్యామ్నాయాలను కూడా సిద్ధం చేశామని చెప్పారు.

**(డెస్క్)**

---------------------------

**Assembly-Future City:**

హైదరాబాద్ నగరాన్ని ప్రణాళికా బద్ధమైన నగరంగా తీర్చిదిద్దనున్నట్లు ఐటీ , పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి D శ్రీధర్ బాబు చెప్పారు. శాసన మండలిలో ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ , శంషాబాద్ విమానాశ్రయం , ఔటర్ రింగ్ రోడ్ కేంద్రంగా పట్టణీకరణ వేగంగా జరుగుతోందన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా 'ఫ్యూచర్ సిటీ' పేరుతో ప్రత్యేక నగరాన్ని అన్ని హంగులతో నిర్మించటానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ , సికింద్రాబాద్, సైబరాబాద్ కు దీటుగా , రంగారెడ్డి జిల్లా 7 మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాల పరిధిలో 770 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఈ ఫ్యూచర్ సిటీని ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేయనునట్లు చెప్పారు. ఇందుకోసం , 'ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ' ని ఏర్పాటు చేసినట్లు వివరించారు.

**(Soundbyte-శ్రీధర్ బాబు)**

**MSL**

-----------------------

**SC హేతుబద్ధీకరణ బిల్లు:**

షెడ్యూల్డు కులాల రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ బిల్లు 2025 ను శాసన సభలో ప్రవేశ పెట్టడం చారిత్రాత్మకమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ పేర్కొన్నారు. ఈరోజు శాసనసభలో బిల్లు ఉద్దేశ్యాలను , నేపధ్యాలను మంత్రి వివరించారు. సామాజిక మార్పుకు దోహదం చేసే మౌలిక అంశం విద్యే అని చెబుతూ... విద్య తోనే సమాజం క్రియాశీలంగా ఉంటుందని మంత్రి అన్నారు.

అత్యంత అణచివేతకు గురయిన వర్గాలకు విద్యలో రిజర్వేషన్ ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

**(Soundbyte-దామోదర రాజ నరసింహ)**

**MSL**

----------------------

**బ్రేక్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**-----------------------**

**అంగన్వాడిల దీక్ష - మంచిర్యాల**

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తు మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు CITU ఆధ్వర్యంలో 48 గంటల నిరవధిక దీక్ష రెండోవ రోజు కొనసాగుతోంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరి మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు , హెల్పర్లకు కోర్టు తీర్పుల మేరకు గ్రాట్యుటీ వర్తింపు చేయాలని , వేతనాలు ప్రతి నెలా 1వ తేదీన చెల్లించాలని డిమాండ్ చేశారు.

**(సౌండ్ బైట్... రాజేశ్వరి సీఐటీయూ అధ్యక్షురాలు)**

**(పిటిసి, మంచిర్యాల జిల్లా)**

---------------------------

**సికింద్రాబాద్ రైల్వే స్టేషన్-కిషన్ రెడ్డి**

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునర్వికాస పనులు వేగంగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి తెలిపారు. 712 కోట్ల రూపాయల అంచనా బడ్జెట్‌తో చేపడుతున్న ఈ ప్రాజెక్టు ఇప్పటివరకు 35 శాతం పూర్తి అయిందని ఈ రోజు సామాజిక మధ్యామంలో తెలిపారు. దక్షిణ బేస్మెంట్ ఫినిషింగ్ పనులు , దక్షిణ అప్రోచ్ రోడ్డు, రెండు యూటీజీల పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. ప్రస్తుతం ఉత్తర, దక్షిణ భవనాల సివిల్ పనులు , ఎయిర్ కంకోర్సు నిర్మాణం , ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు, దక్షిణ ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ , రెండు అదనపు యూటీజీల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

**(డెస్క్)**

-------------------------

**BC బిల్లులు:**

రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల వారికి విద్య , ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచే ప్రతిపాదనతో రెండు వేరు వేరు బిల్లులను BC సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు శాసన మండలిలో ప్రవేశపెట్టారు. తెలంగాణా వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డ్ తెగల (విద్యా సంస్థలలో సీట్లు, రాష్ట్ర సర్వీసుల్లో నియామకాలు , పదవుల రిజరేవేషన్ల బిల్లు 2025) , తెలంగాణా వెనుకబడిన తరగతుల (గ్రామీణ , పట్టణ స్థానిక సంస్థల్లో సీట్ల రిజర్వేషన్) బిల్లు 2025 ను నిన్న శాసన సభ ఆమోదించిన విషయం తెలిసిందే..

**(MSL)**

---------------------------

**సీఎం-రాజీవ్ వికాసం**

రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు *రాజీవ్ యువ వికాసం* పథకాన్ని ప్రారంభించినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ పథకం ద్వారా దళిత , ఓబీసీ, గిరిజన, మైనార్టీలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల యువత అన్ లైన్ ద్వారా ప్రభుత్వానికి అభ్యర్థన చేస్తే స్వయం ఉపాధికి అవసరమైన ప్రారంభ నిధిని పొందే అవకాశం కల్పిస్తున్నట్టు తెలిపారు. యువత తమ కలలను నిజం చేసుకునేందుకు ఈ పథకం ద్వారా ప్రభుత్వం అవరమైన నిధులు మంజూరు అవుతాయని తెలిపారు.

**(డెస్క్)**

-------------------------

**వాతావరణం**

రాష్ట్రంలో రాగల మూడు రోజులు పొడి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది ఈ రోజుల్లో అక్కడక్కడ ఉదయం వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని అంచనా వేసింది. రాబోయే రెండు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతల్లో ఎలాంటి మార్పులు ఉండవని వెల్లడించింది. ఈ నెల 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

**(డెస్క్)**

----------------------

**ఎండ్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.